


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
2 జూలై 2024

తెలంగాణ ప్రాంతీయం


### మినిస్టర్స్ క్వార్టర్స్‌లో

## వైద్యుల దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, జులై 1 (నినాదం న్యూస్)**

తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యానికి శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యుల సేవలను కొనియాడారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు, రాబోయే రోజుల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రిఫరల్ ఆసుపత్రుల వరకు అనుసంధానం చేసేలా వ్యవస్థను తీసుకు వస్తామని పేర్కొన్నారు. మానవ వనరుల కొరత లేకుండా వైద్యుల నియామకంతో పాటు కింది స్థాయి సిబ్బంది వరకు అన్ని రకాల పోస్టులను భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్దన్ అతి తక్కువ కాలంలోనే ప్రజారోగ్య వైద్యుల భర్తీకి 435 పోస్టులను మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యుల నియామకంలో వయసుకు ప్రాధాన్యతనిస్తూ సీనియారిటీ పాయింట్లు కలపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మిగతా శాఖలలో ఉన్న వైద్యుల పోస్టులను కలిపి పోస్టుల సంఖ్యను పెంచాలని విన్నవించారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ అభిరామ్, డాక్టర్ శశి కుమార్, డాక్టర్ నిఖిల్ డాక్టర్ వంశీ, డాక్టర్ భరత్, డాక్టర్ నవీన్ తో పాటు వివిధ జిల్లాల నుండి పబ్లిక్ హెల్త్ డాక్టర్‌లు పాల్గొన్నారు.

## దారి పోడవునా.. దుర్వాసన



### పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుగునీరు
### పట్టించుకోని అధికారులు

**మహేశ్వరం, జూన్ 1 (నినాదం న్యూస్)**

నియోజకవర్గంలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీ వద్ద రోడ్డు పొడవునా దుర్వాసనతో ముక్కు మూసుకో వలసిందే. సంకేశ్వరం బజార్ వెళ్ళే రోడ్డు మీద రావడంతో కాలనీ నుంచి రావడం పాదచర్లు, వాహన దారులు, బ్యాంకుకు వచ్చే కస్టమర్లు, విద్యార్థులు డ్రైనేజీ పొంగి పొల్లడం వల్ల వచ్చే వ్యర్థాలు దుర్వాసనతో జారీ గాయాల పాలవుతున్నారు. ఎక్కడికక్కడ చిన్నచిన్న వాణిజ వ్యాపారస్తులు దుర్వాసనతో కాలనీలలో జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల తరబడి డ్రైనేజీ మురికి నీరు పొర్లుతున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గంటలు కాదు రోజులు కాదు నెలలు తరబడి పొంగిపొర్లుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. డ్రైనేజీ సమస్య అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే దాఖలాలు లేవని బస్తి వాసులు ఆరోపిస్తున్నారు. వాటర్ వర్కర్స్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో నిత్యం డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లుతూ ప్రవహిస్తుంది. డివిజన్ పరిసర ప్రాంతాల్లో నిత్యం ప్రదక్షిణలు చేసి నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ధోబి ఘాట్ చౌరస్తా, సంతోష్ నగర్, ఐఎస్ సదన్, మాదన్నపేట్, సైదాబాద్, మలక్ పేట, కోటి, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ ప్రతిరోజు ప్రయాణికులు వేల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఇకపోతే సమీపంలో ఉన్న పాఠశాలలు దేవాలయాలు, చర్చిలు స్థానికులు పాదచారులు వాహనదారులు చిరు వ్యాపారస్తులు పరిధిలోని వివిధ ప్రాంతాలలో పొంగిపొర్లుతుండగా పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇక్కడి అధికారులు సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల నివాసులు పేర్కొంటున్నారు. ఎప్పుడు చూసినా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని దీంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అయోమయంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఇక్కడి క్రింది స్థాయి సిబ్బంది తమకు ఏమీ తెలియదని తప్పించుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. మామూలు సమయంలో నిత్యం పొంగి పొర్లుతూ రోడ్ల అని దుర్గంధం వెదజల్లుతూ జలాశయాలను తలపిస్తున్నాయి. వర్షాలు కురిస్తే వరదనీటితో పొంగిపొర్లి డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలు సైతం పోతాయని అలాంటి సమయములలో రాకపోకలు సాగించడానికి భయాందోళనలకు గురవుతున్నారని అటు ప్రజలు ఇటు వాహనదారులు అటు పోలీసులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించి తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారని ప్రాణాలు పోతే తప్ప వాటర్ వర్కర్స్ అధికారులకు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డ్రైనేజీ పొంగి పొర్లుతున్నదంతో పనులు నిలిచిపోయాయి వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్కర్స్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

## దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలి

### - కొప్పుల నరసింహా రెడ్డి



**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి, జులై1 (నినాదం న్యూస్)**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని గవర్నమెంట్ కళాశాల వెనకాల ప్రియదర్శిని కాలనీ రోడ్ నంబర్ 9లో దొంగతనం జరిగిన పి.రాజు స్వాతి గారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సోమవారం పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఇంట్లోనే ఉంటూ ఒకరోజు తమ బంధువు చనిపోయాడని అంత్యక్రియలకు వెళ్లి వచ్చేసరికి ఘటన జరగడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా ఎవరైనా తమ ఊర్లకు, ఏదైనా పనిమీద బయటికి వెళ్తున్నారంటే మీ పక్కింటి వారికి సమాచారం ఇచ్చి కొంచెం మా ఇంటి వైపు చూస్తూ ఉండండి అని తెలియజేసి వెళ్ళండి అని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో సీ.సీ కెమెరాలు అమర్చడం ఎంతో ముఖ్యమని అన్నారు. అదేవిధంగా పోలీసు వారు నైట్ టైంలో తమ కాలనీలలో పెట్రోలింగ్ నిర్వహించకపోతే స్థానిక పోలీస్ స్టేషన్లోకి వెళ్లి మా కాలనీలో పెట్రోలింగ్ నిర్వహించండని ఫిర్యాదు చేయండి అని అన్నారు. జరిగిన దొంగతనంలో దాదాపు 36 తులాల బంగారం, 15 తులాల సిల్వర్ ఆభరణాలు దొంగిలించడం బాధాకరమంటూ పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని దొంగలను తొందరగా పట్టుకునే ప్రయత్నం చేసి వారి వస్తువులను అప్పగించే విధంగా చేయాలని పోలీసులు అధికారులను కోరారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన సిఐలు

### -చేవెళ్ల సిఐగా భూపాల్ శ్రీధర్
### -చేవెళ్ల మొయినాబాద్ షాబాద్ డిటెక్టివ్ సిఐగా రమేష్ నాయుడు



**చేవెళ్ల జులై 01 (నినాదం న్యూస్)**

శాంతి భద్రతల విషయంలో రాజులేకుండా పనిచేస్తానని,చేవెళ్ల నూతన సీఐగా నూతన బాధితులు చేపట్టిన సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నూతన సీఐగా భూపాల్ శ్రీధర్ పదవి బాధ్యతలు చేపట్టారు. చేవెళ్లలో సీఐగా విధులు నిర్వహించిన లక్ష్మారెడ్డి ఐటీ కాదిడారుకు బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలోకి భోపాల్ శ్రీధర్ నియమించారు. చేవెళ్ల మొయినాబాద్ షాబాద్ డిటెక్టివ్ సిఐగా జి. రమేష్ నాయుడు కూడా సోమవారం తన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. మట్కా గుట్కా పేకాట ఇసుక అక్రమ రవాణా సంబంధించి ఎట్టి పరిస్థితులను రాజీపడే ప్రసక్తి లేదన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సీఐలకు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ప్రదీప్ కుమార్ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం సిఐలు చేవెళ్లలో ఏసిపి జి కిషన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## రేపు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

### - సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన
### - పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష



**పాలేరు జూలై 1 (నినాదం న్యూస్)**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ జిల్లా తోడేళ్లగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువను పరిశీలిస్తారని పేర్కొన్నారు. 10 గంటలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయ పాలెం మండలం తిప్పారెడ్డిగూడెం చేరుకొని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ ఆకేరు జలధారను సందర్శిస్తారని తెలిపారు. 11 గంటలకు దమ్మాయి గూడెంలో సొరంగ ప్రవేశ భాగాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. -మిగతా 2లో

### టెన్త్ ఫెయిల్ అవ్వడంతో

## యువకుడి ఆత్మహత్య

**అల్వాల్, ఏప్రిల్1 (నినాదం న్యూస్)**

అల్వాల్ సర్కిల్ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆఫీసర్స్ కోటర్స్ లో నివాసం అఖిల్ వయస్సు (17)తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. రెండోసారి కూడా పదో తరగతి ఫెయిల్ అవ్వడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది.

ప్రస్తుతం నానమ్మ వద్ద ఉంటున్నాడు. కాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు .

## రేపు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)

11:30 గంటలకు బీరోలు కెనాల్ సొరంగ ఆడిట్ ను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి మండలం పోచారం కెనాల్ సొరంగ నిష్క్రమణ భాగాన్ని, మధ్యాహ్నం 1:30 గంటలకు నర్సింహులగూడెం గ్రావిటీ కెనాల్ ను పరిశీలిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి కూసుమంచి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, నియోజకవర్గంలోని మండల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### కార్పొరేటర్ శ్రవణ్




**మల్కాజిగిరి, జులై 1(నినాదం న్యూస్)**

పరుసరాలను పరుశుభ్రత ప్రతీ ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఎల్ బి నగర్ కాలనీ, జిహెచ్ఎంసి పార్క్ పరిసర ప్రాంతాలలో ఇతర కాలనీ వారు, అన్యులు వాహనాలపై వచ్చి చెత్త వేస్తున్నారని, స్థానిక రెసిడిన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్థానిక కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్‌కి చరవాణి ద్వారా తెలియ చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ బస్తీ ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఎల్ బి నగర్ కాలనీలో అవగాహన – ర్యాలీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే చెత్త వేయాలని, అందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ వారికి రూ.100/- ప్రతీ నెల ఇవ్వాలని తెలిపారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ వారు దుర ప్రాంతాలకు వెళ్లి నట్లయితే ఇతరులచే ఆటో సేవలు అందునట్లు ఏర్పాట్లు చేసుకోవాలని ఆటో టిప్పర్ వారికి తెలిపినారు. అనంతరం ఇమన్యానుల్ పాఠశాల విద్యార్థులతో ప్రతీ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే చెత్తను ఇస్తామని భాహిరంగ ప్రదేశాలాల్లో రోడ్లపై చెత్త వేయము మా కుటుంబ సభ్యులతో వేయించమని అందుకు కుటుంబ సభ్యులకు అవగాహన కాల్పుస్తామని, ఇది అందరి సామజిక బాధ్యత అని ప్రమాణం చేయించిన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్ బి నగర్ సంక్షేమ సంఘము సభ్యులు శ్రీనివాస్, పారిశుధ్య అధికారి యాదగిరి జవాన్ సంతోషమ్మ, వెంకటేష్, బాలమణి, గిరి, ఎస్ఎఫ్ఏఎస్, సరిత, జ్యోతి, ఆర్ పి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి

### - చేవెళ్ల ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

**చేవెళ్ల జూలై 01 (నినాదం న్యూస్)**

పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి భరోసాగా నిలుస్తుందని చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్ పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామానికి చెందిన పట్లోళ్లల సాయి గణేష్ రెడ్డి అనారోగ్యానికి గురవడంతో సీఎం సహా నిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి సీఎం సహాయ నిధి మంజూరవగా, సోమవారం చేవెళ్ల ఇన్చార్జి పామన భీమ్ భారత్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పేద ప్రజలు ఆర్థిక స్తోమత బాగా లేక అనారోగ్యాలకు అనారోగ్యాలకు గురైనప్పుడు సీఎం సహా నిధి, పథకం అండగా నిలుస్తుందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం అనారోగ్యాలను బాగు చేసుకుని రోగాల భారీ నుంచి బయటపడి తమ ప్రాణాలను రక్షించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నెంబర్ చింపుల యణ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి, సురేందర్ రెడ్డి,, గ్రామ సీనియర్ నాయకులు వేణుగోపాల్ వారి కుటుంబ సభ్యులు వున్నారు.



# పిఎస్‌లలో ఎస్‌పి తనిఖీలు



**మెట్ పల్లి జూలై 01. నినాదం ప్రతినిధి:**జగిత్యాల జిల్లా మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్. ఎస్పీ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో,రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజ ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరా ల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు, మెట్ పల్లి సీ.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐలు ,చిరంజీవి, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం

### - జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి



**చేవెళ్ళ జులై 01(నినాదం న్యూస్)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుండాల ప్రత్యేక సర్వసభ్య సమావేశం పిఏసిఎస్ చైర్మన్ నక్క బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల వ్యవసాయ అధికారి తులసి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో రైతు భరోసా కార్యక్రమం పై రైతుల అభిప్రాయాలు తెలిపారు. సంఘంలోని రైతుల సూచనలు సలహాలు తెలియజేయవలసిందిగా జిల్లా సహాయ అధికారి ఆదేశించారు. సమావేశంలో50 మంది రైతులు పాల్గొన్నారు. సభలో పాల్గొన్న వారిలో 24 మంది10 ఎకరాల సాగుభూమికి 21మంది రైతులు 5 ఎకరాల సాగు భూమికి 1 రైతు పరిమితి లేకుండా ఎంత సాగు చేసే అంత భూమికి ఇవ్వాలని 1రైతు కౌలు రైతుకు కూడా ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వాలని కోరారు. ఇందులో ముగ్గురు రైతులు మాత్రం రైతు భరోసా కు బదులుగా సబ్సిడీ వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎల్– కో సత్యనారాయణ రెడ్డి గుండాల పిఏసిఎస్ సీఈవో మధుసూదన్ రెడ్డి ఏడిఏ రమాదేవి ఏఈఓ స్వామి ప్రియా పిఏసిఏ డైరెక్టర్ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం

### - పాల్గొన్న కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, జూలై 1 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామా గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ "ఏ" కమిటీ హాల్లో డివిజన్ బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన జరిగింది. అనంతరం కమిటీ హాల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సింగారం మల్లేష్, మురళీకృష్ణ, శ్రీనివాస్ రావు, భరత్, నరేష్ గౌడ్, శివ, పులి రాజు, శివానందం మోనేష్, లక్ష్మణ్, విజయ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా జాటోత్ ఠాను నాయక్ జయంతి

**మహేశ్వరం, జులై 1 (నినాదం న్యూస్)**



సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠానునాయక్ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అన్నారు. సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడారు. విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేసి ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించాలన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఠాణు నాయక్ పోరాడారని అన్నారు. అటువంటి నాయకుని విగ్రహాన్ని ట్యాంక్ బ్యాండ్ మీద ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఠాణు నాయక్ త్యాగాన్ని గుర్తించి విగ్రన్ని ట్యాంక్ బండ్ మీద పెట్టేలా చర్యలు తీసుకోవాలి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## సిఈఐఆర్ యాప్‌తో మొబైల్‌ను దొరికించిన పోలీసులు

### - బాధితునికి అందించిన ఎస్సై రవూఫ్



**కోడంగల్ జులై1 (నినాదం న్యూస్) :** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలంలోని బోడబండ తాండకు చెందిన లక్ష్మణ్ నాయక్ తన మొబైల్ పోగొట్టుకున్న విషయంపై గత కొన్ని రోజుల క్రితం బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. సిఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించిన పోలీసులు లక్ష్మణ్ నాయక్‌ను పిలిపించి ఎస్సై రవూఫ్ చేతుల మీద అతనికి సెల్ ఫోన్ అందించారు. ఈసందర్భంగా తనకు సెల్ ఫోన్ దొరికించి ఇచ్చినందుకు ఎస్సై రవూఫ్ పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో లక్ష్మణ్ తో పాటు తుకారాం,మల్లేష్ ఉన్నారు .

## ఘనంగా నల్ల పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం

**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి, జులై1 (నినాదం న్యూస్)**

నల్ల పోచమ్మ తల్లి దేవాలయం, ద్వితీయ వార్షికోత్సవము బాలాజీ నగర్ లో, ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కాలనీవాసులకు మొక్కిన ముక్కులు తీర్చే తల్లిగా నల్ల పోచమ్మ దేవాలయం ఎంతో పవిత్రతను చాటుకుంది, మహిళా భక్తురాళ్లు కోలాటంతో, ఆలయంలో సందడి చేశారు. మూడు రోజులు భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి రవి శాస్త్రి ఆధ్వర్యంలో 29-30-1 ఈ మూడు రోజులుపూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది, చివరి రోజున హొామ పూర్ణాహోలతో కార్యక్రమాల ముగింపు చేశారు. చుట్టుపక్కల కాలనీ వాసులకు బోనాలు సమర్పించడానికి ఇక్కడే ప్రసిద్ధంగా ఉంటుందని పూజారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, మిరియాల ప్రభాకర్,కాలనీ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, ట్రెజరీ హనుమంతు రెడ్డి, శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

-ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం

**చేవెళ్ల జులై 01(నినాదం న్యూస్)**

విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 700 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీబర్స్మెంట్ పెండింగ్లో ఉందన్నారు. స్కాలర్షిప్, ఫీ రియంబర్స్మెంట్ ఆధారంగా చదువుకునే పేద విద్యార్థుల సకాలంలో చెల్లించకపోవడం వల్ల వారి చదువు మధ్యలోనే ఆగిపోతుందని విచారం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం సరికాదన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లాలోని అనేక మండలాల్లో గల ప్రైవేటు పాఠశాలల తీరు ప్రభుత్వ నిబంధనలకు



విరుద్ధంగా ప్రవేశాలు, పుస్తకాలు దుస్తులు అమ్మడం, అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మల్చుకుంటున్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో సామాన్యులకు ఒక విద్య, డబ్బు ఉన్న వాళ్లకు మాత్రమే ఉన్నత ప్రమాణాలతో విద్య అందుతుందని ప్రజలు భావిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే జోరుగా అడ్మిషన్లు తీసుకుంటున్నారు. సామాన్య విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బు లేక నాణ్యమైన విద్య అందించలేకపోతున్నామని మనో వేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక వస్తువులు లేక విద్యార్థులు కూడా ప్రతిభావంతులుగా రాణించలేకపోతున్నారు. స్వతంత్ర భారతదేశంలో విద్య వైద్యం పేద వాళ్లకు అందడం లేదు. ప్రైవేటు విద్యా సంస్థలపై మండల విద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడాన్ని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో (ఎంఇఒ)ల తనిఖీలు చేయకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంతగానో నష్టపోతున్నారు. ఎంతోమంది విద్యా అధికారులు ఉన్నప్పటికీ పర్మిషన్లు లేకుండా కళాశాల, పాఠశాలలు ఎలా నిర్వహిస్తున్నారు అనే ప్రశ్నా ప్రజలలో తలెత్తుతుంద న్నారు. విద్యా హక్కు చట్టం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేటు కళాశాల, పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన చేయాలి

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్



**పాలేరు జూలై 1(నినాదం న్యూస్)**

నేలకొండపల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకకుండా అధికారులు గ్రామాల్లో అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రజల ఆరోగ్య సమస్యలపై గ్రామాల్లో ప్రతేక అధికారిని నియమించాలని బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి ఎంపీడీఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ మోహినూద్దీన్, మండల నాయకులు బాజా రామకృష్ణ, పిట్టల సూరిబాబు,నాయకులు కందికొండ రమణ,గండారపు వెంకటేశ్వర్లు, దూదిపాళ్ళ వినయ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి సోమవారం ప్రజావాణి లో ఫిర్యాదుల స్వీకరణ

**అల్వాల్, జూలై 1( నినాదం న్యూస్)** ప్రతి సోమవారం ప్రజావాణి లో ప్రజల ఫిర్యాదుల స్వీకరించడం జరుగుతుందని అల్వాల్ సర్కిల్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి నరసింహారెడ్డి ,లలిత కుమార్, రంజిత్ రెడ్డి ఎంటమాలజిస్ట్ అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## కొత్తకొండ ఆలయ లెక్కింపు

**భీమదేవరపల్లి జూలై 1 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో సోమవారం రోజు హుండీ లెక్కింపు జరిగింది. గత మూడు నెలలకు గాను మొత్తం ఆదాయం 5,38.234 రూపాయలు రాగా, నోట్లు 5,08.445 నాణేలు 29789,విదేశీ కరెన్సీలు7 వచ్చినవి. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి, కొత్తకొండ ఎంపీటీసీ యాటప్రోలు రాజమణి శ్రీనివాస్, పూదరి రవీందర్ గౌడ్ పిడిశెట్టి కనకయ్య కొంగుండ సమ్మయ్య మాడిశెట్టి కుమారస్వామి శ్రీ సరస్వతి సేవాసమితి కొత్తకొండ సభ్యులు, గోమాత సేవా సమితి హుస్నాబాద్ సభ్యులు, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు హనుమకొండ, ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా



**మునగాల,జులై 1 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో ఉన్న మునగాల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం లో రైతు భరోసా అమలు, నియమ నిబంధనల కోసం రైతుల నుంచి అభిప్రాయ సేకరణ కోసం సంఘ అధ్యక్షుడు కందిబండ సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం సంఘ పరిధిలో ఉన్న వివిధ గ్రామాల రైతులతో, సంఘ సిబ్బంది, అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా సహకార ఆడిట్ అధికారి/ డిప్యూటీ రిజిస్టార్ పద్మ,అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ బాణోతు క్రిష్ణ పాల్గొని మాట్లాడుతూ... మునగాల పిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతులు తమ తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా తెలియజేశారని.... వీరి అభిప్రా యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ వాస్తవంగా రైతులందరికీ మేలు జరిగేలా గత ప్రభుత్వం అమలు చేసిన విధంగానే అమలు చేస్తే బాగుంటుందని... రైతు చల్లగా ఉంటేనే గ్రామం,రాష్ట్రం,దేశం సుభిక్షంగా ఉంటుందని, అన్నం పెట్టే రైతన్నను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల వ్యవసాయ శాఖ అధికారి బానోత్ అనిల్ కుమార్ , క్లస్టర్ ఏ ఈ ఓ ముస్తఫా,సంఘ డైరెక్టర్ లు వీరభద్ర రావు,భూక్యా చంద్రు, రైతు సంఘ ప్రతినిధులు ఉప్పుల యుగంధర్ రెడ్డి,గోపిరెడ్డి కోటి రెడ్డి, కాసర్ల రంగన్న,కాసాని వీరయ్య, రణబోతు వీరారెడ్డి బొంతు వేంకటేశ్వర రావు,గోపిరెడ్డి నాగిరెడ్డి బొళ్ళ రామిరెడ్డి, సంఘ కార్యదర్శి రాజుల బసవయ్య రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల విధానంపై రైతులకు అవగాహన



**చొప్పదండి జులై 1 (నినాదం న్యూస్)**

గుమ్లాపూర్ గ్రామాల రైతు క్షేత్రాల్లో సోమవారం డబ్ల్యూ డబ్ల్యు ఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో నవ ధాన్యాల ద్వార పచ్చిరొట్ట ఎరువుల తయారు విధానం, భూసారపెంపుదల,మిత్ర పురుగులను, నేలా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో రైతులకు వివరించారు.( డబ్ల్యూ డబ్ల్యు ఎఫ్) వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనే స్విస్ ఆధారిత అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ ఆధ్వర్యంలో నవక్రాంతి రైతు ఉత్పత్తి విధానంపై టెక్నికల్ అధికారి మాధవి మాట్లాడుతూ బెటర్ కాటన్ ఇనిషియేటివ్ కార్యక్రమం క్రింద పత్తిలో అంతర్ పంటగా నవధాన్యాల సాగు చేస్తూ నేల సహజ స్వభావాన్ని కాపాడుకోవడం ఎలాగో రైతులకు అర్థమయ్యే విధంగా తెలియ జేశారు.వేసవిలో రైతులు పెసరు,శనగ, పిల్లిపేసర,జిలుగా, బొబ్బర, మినుములు, మొక్కజొన్న,గోధుమ,రాగులు,సజ్జలు ఇలా పచ్చిరొట్ట నవధాన్యాలను దుక్కిలో చల్లుకొని, రెండు మూడు నీటి తడులను ఇచ్చి 45రోజుల వయస్సులో పూత దశలో పంటను భూమిలో కలియదున్నాలి.తద్ ద్వారా అది భూమిలో కుళ్లిపోయి కంపోస్టు ఎరువులాగ తయారుఅయి కర్బనం పెరిగి అంతర్ పంటమొక్కలకు పోషకాలను అందిస్తుందనీ అన్నారు, ఇలాంటి సాగు విధానాలతో ముఖ్యంగా జీవవైవిధ్యాన్ని కాపాడుకో వచ్చునీ, మిత్రపురుగుల సంరక్షణ,భూసార పెంపు మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.యు. మేనేజర్ నిఖిత, ఫీల్డ్ ఆఫీసర్ చంద్ర లీల,సాయి కుమార్, రాజ శేఖర్ ,రైతులు విలాసాగరం అంజయ్య, పొరండ్ల మోహన్,బద్దేనే పెల్లి రాజు,లచయ్య,కొమ్ము వెంకటి,ఇంద్రవ్వ మొదలగు వారు పాల్గొన్నారు.

## టి20 వరల్డ్ కప్ భారత్ గెలుపు పట్ల వర్షం



**అల్వాల్, జూలై 1( నినాదం న్యూస్)**

టీ 20 వరల్డ్ కప్ 2 వ సారి గెలిచిన భారత్ కీర్తి పథకాన్ని ఎగురవేసిన టీమ్ ఇండియా అభినందలు తెలిపారు. అల్వాల్ యునైటెడ్ స్పోర్ట్స్ వింగ్ ఫౌండర్ కె. రఘు గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ మెంబర్లు నాగేశ్వర్ రావు, ప్రవీణ్, కృష్ణంరాజు, రవి,సుధాకర్ , వర,పవన్ లు కలిసి ఉత్సాహం ఉత్సాహం నిర్వహించుకున్నారు. జయహెూ భారత్ అంటూ పండగ వాతావరణంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

## వైద్యుల దినోత్సవం సందర్భంగా సన్మానం




**అల్వాల్, జూలై 1 (నినాదం న్యూస్)**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి అల్వాల్ డాక్టర్లను డాక్టర్ ప్రసన్న కుమారి, డాక్టర్ శైలజ, డాక్టర్ అనగ్ లను ఘనంగా సత్కరించిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.తదనంతరం ఆమె మాట్లాడుతూ, కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తాడు, కనిపించే ఈ దేవుళ్ళు మనకు పునర్జన్మ ఇస్తారని ,అసలైన దేవుళ్ళు వైద్యులే అని అన్నారు. వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మన్నుల పొందుతున్న వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, వివన్ రాజు ,కన్నా గౌడ్, శ్రావణగిరి, అరుణ్, ప్రేమ్ కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నాగోల్ నూతన సిఐగా సుదీర్ కృష్ణ

**ఎల్బీనగర్ నినాదం ప్రతినిధి, జులై1 (నినాదం న్యూస్)**



నాగోల్కి నూతన ఇన్స్పెక్టర్గా 2009 బ్యాచ్ చెందిన ఎస్.సుధీర్ కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాలాపూర్, కీసర, పాడి షరీఫ్ డిఐగా పని చేసి ఇప్పుడు నాగోల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా సిఐ మాట్లాడుతూ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధి లో లా అండ్ ఆర్డర్ పకడ్బందీగా అమలు చేసి శాంతి భద్ర తల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఏదైనా జరిగితే చుట్టుపక్కల ప్రాంత ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.



## ధరణి మహిళా క్లబ్ ను ప్రారంభించిన ఎంపీపీ

**ధర్మారం జులై 1 ( నినాదం న్యూస్)**
డాక్టర్ మడేకర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ధరణి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ ధర్మారం ఆసుపత్రిలో ధర్మారం మండల ఎంపీపీ ముత్యాల కరుణ శ్రీ చేతుల మీదుగా సోమవారం రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.డి.జి రీజియన్ అడ్వైజర్ లయన్ అనంతుల శివప్రసాద్ రీజియన్ చైర్మన్ లయన్ తన్నీరు రాజేందర్ జోన్ చైర్మన్ పర్సన్ లయన్ డాక్టర్ కామణి శ్రీనివాస్ రీజియన్ కార్యదర్శి లయన్ పుచ్చకాయల మునీందర్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు లయన్ తలమకి రవీందర్ శెట్టి ధరణి మహిళా క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ తన్నీరు పద్మ కోశాధికారి లయన్ శ్రీవిద్య వైస్ ప్రెసిడెంట్ 1 లయన్ చింతపండు జలజ లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ 3 లయన్ నాడెం శ్రీనివాస్ లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ ఎండి ముజాహిద్, కోశాధికారి లయన్ కట్ట రమేష్ ధరణి మహిళా క్లబ్ డైరెక్టర్ లయన్ పుచ్చకాయల శకుంతల లయన్ మిట్టపల్లి చంద్రకాంత్ రెడ్డి వైద్యులు లావణ్య శృతి స్పందన పాల్గొన్నారు.

# యమపాషాలతో ప్రాణ సంకటమే



**- భీక్య తండాలో బాధితుడి రోదన**
**- బిక్కుబిక్కుమంటున్న సురేష్ కుటుంబం**

**కారేపల్లి, జూలై 01 (నినాదం న్యూస్):**
కరెంటు తీగలే యమపాషాలుగా మారుతున్నాయని కుటుంబం ప్రతిరోజు బిక్కుబిక్కుమంటున్న సంఘటన కారేపల్లి మండలం, భీక్య తండాలో చోటు చేసుకుంటుంది. బానోతు సురేష్ పూరిగుడిసె పైనుండి కొన్నేళ్ల క్రితం విద్యుత్తు అధికారులు 11 కెవి తీగలను లాగారు. ఆ సమయంలో కుటుంబం ముందస్తు భయాందోళనలను పసిగట్టి తీగలు వేయకూడదని ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు పట్టించుకోలేదు.

**గాలి వేసింది అంటే గుండెల్లో గుబులు**
పూరి గుడిసె పైనుండి విద్యుత్తు తీగలు లాగడంతో చిన్నపాటి గాలి వీసిన సురేష్ కుటుంబం బిక్కుబిక్కుమంటూ గుండెల్లో గుబులు కలుగుతుంది. అంతేకాక విద్యుత్తు తీగలతో సురేష్ కుటుంబం స్వల్పకాలిక ప్రమాదాల బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. సమస్యను వివరించి అధికా రులను వేడు కుంటున్న మండలం నుండి మొదలు జిల్లా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని కుటుంబ సభ్యులు ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు.



ఇప్పటికైనా సమస్యపై అధికారులు కన్నేసి ఈ విద్యుత్ తీగలను ఇల్లు లేని ఖాళీ ప్రదేశాల నుండి మారిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ సంఘటన విషయమై ఏఈ విజయ్ కుమార్ ను వివరణ కోరగా తాను కారేపల్లి మండలంలో విధులు నిర్వహించే సమయంలో ఏర్పాటు చేయలేదు. బాధితుడు ప్రభుత్వానికి చలానాలు, నగదు కడితే అటు నుండి తీగలు మార్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

## దేవుడు తర్వాత కనిపించే దైవం డాక్టరే

### మానవ సేవ వాట్సాప్ గ్రూప్ సభ్యులు

**మల్కాజిగిరి, జులై 1(నినాదం న్యూస్)**



జాతీయ డాక్టర్ల దినోత్సవంను పురస్కరించుకొని మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో బస్తీ ప్రజలకు తక్కువ ఫీజు తో పేదలకు వైద్యం అందిస్తున్న విలేజ్ డాక్టర్ సుధాకర్ ను సోమవారం మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ మానవ జీవనశైలిలో ఎంతో కీలకమైన భూమిక పోషిస్తున్న వ్యక్తులు డాక్టర్లే అలాంటి డాక్టర్లలలో డాక్టర్ సుధాకర్ ముందు వరుసలో ఉంటారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కరోనా లాంటి ప్రాణాంతక వైరస్ ని కూడా లెక్క చేయకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ తక్కువ మొత్తంలో ఫీజ్ తీసుకొని ఇంటి వద్దకు కూడా వచ్చి వైద్య సేవలు అందించే మంచి వ్యక్తులు డాక్టర్ సుధాకర్, అని కొనియాడ్షార. డాక్టర్స్ దినోత్సవం రోజున డాక్టర్లను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ సభ్యులు మొహమ్మద్ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియాణాం నయనం ప్రధానం : ఎంపీపీ


**మునగాల,జులై 1 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రం స్థానిక గణపవరం సెంటర్ సమీపంలో ఉన్న అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి కాంప్లెక్స్ లో సోమవారం సాయి ఐ కేర్ సెంటర్(డాక్టర్ తండు స్వాతి) ను మునగాల ఎంపీపీ ఎలక బిందు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎలక బిందు మాట్లాడుతూ సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు అంటే ఇంద్రియాలన్నింటిలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవని అర్థం. కళ్ళు లేకుండా, లేదా కనుచూపు లేకుండా మన రోజు వారీ జీవితాన్ని అసలు ఊహించను కూడా ఊహించుకోలేము. అయితే కంటికి సంబంధించి కొన్ని చిన్నచిన్న జాగ్రత్తల గురించి తెలియక చాలామంది బాగా నష్టపోతున్నారు. అతి చిన్న వయసులోనే కళ్ళద్దాలు పెట్టుకోవలసిన పరిస్థితులు తెచ్చుకుంటున్నారు. ఇంకా ఇలా రకరకాల కంటి వ్యాధుల బారినపడుతున్నారని, అటువంటి వారి కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఐ కేర్ ఏర్పాటు చేయడం నిజంగా హర్షించదగ్గ విషయం అని ... ఈ సందర్భంగా డాక్టర్ తండు స్వాతికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.. మునగాల మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు కంటి సంబంధ సమస్యలకు పరిష్కారం చూపుతూ.... అందరి మన్ననలు పొందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మునగాల మాజీ సర్పంచులు కాసర్ల కోటేశ్వరరావు, చింతకాయల ఉపేందర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి,గంధం సైదులు,కె శ్రీనివాస్, కొమ్ము ఈదారావు, రషీద్,మెడికల్ షాపు రాంబాబు, ఇరుగు ఎల్లయ్య,పిడమర్తి గాంధీ,రాము తదితరులు పాల్గొన్నారు.



## పత్తిపాకలో ప్రబలిన జ్వరాలు

### - ఒకరికి డెంగీ లక్షణాలు?

**ధర్మారం జులై 1 ( నినాదం న్యూస్)**



ధర్మారం మండలం పత్తిపాక లో పలువురు జ్వరాల తో బాధపడుతున్నారు. కాగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒకరికి డెంగీ లక్షణాలు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయం తెలిసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం. ఇదిలా ఉంటే అధికారుల తీరు చేతులు కాలాక ఆకులు పట్టు కున్నట్లు ఉందని స్థానికుల ఆరోపిస్తున్నారు. 20 రోజుల్లో పలుమార్లు కురిసిన గ్రామంలో పారిశుధ్యం లోపించింది. వీధుల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు అవసాలుగా మారాయి. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి క్లోరినేషన్ చేసిన దాఖలాలు కనిపించడం లేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. గ్రామంలో జ్వరాలు ప్రబలి, ఒకరికి డెంగీ లక్షణాలున్నట్లు తెలియడంతో ఇప్పుడు అధికారులు హడావిడి చేస్తున్నారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- -జులై 18 నుంచి జరిగే డిఎస్సీ ని వాయిదా వేయాలి
- -ఉపాధ్యాయ బదిలీలు, ఖాళీలతో ఏర్పడిన పోస్టులను భర్తీచేయాలి
- -25 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి
- -ప్రిపరేషన్ కి కనీసం 3 నెలలు గడువు ఇవ్వాలి
- - జిఒ 46 ను రద్దు చేయాలి
- - ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- - నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్ తో ప్రభుత్వం చర్చలు జరపాలి
- - స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ లో 30:70 గా ఇవ్వాలి
- - ఉపాధ్యాయ డిఎస్సీ అభ్యర్థి వెంకట్ కిందిగేరి (ఎంఎ,ఎంఇడి)



**కోడంగల్ జూలై 1 నినాదం న్యూస్:**
జులై 18 నుంచి జరిగే ఉపాధ్యాయ డిఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల వరకు టెట్ పరీక్షకు ప్రిపరేషన్ కొనసాగించిన వారు టెట్ పరీక్ష పూర్తయి ఫలితాలు వెలువడిన అనతికాలంలోనే డిఎస్సీ పరీక్షలు రాయడం ఇబ్బంది కరమని, కనీసం మూడు నెలలు సమయం ప్రిపరేషన్ కు ఇవ్వాలని చాలా మంది అభ్యర్థులు ఇప్పటికే వాపోతున్నారు. ఈసందర్భంగా కోడంగల్ ప్రాంతానికి చెందిన కిందిగేరి వెంకట్ డిఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మెగా డీఎస్సీ ద్వారా 25,000 పోస్టులు వేస్తామని గతంలో అనేక సందర్భాలలో నాయకులు మాటిచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 5000 పోస్టులకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం మరో 6000 పోస్టులను జత చేసి11,000 పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని ఆయన అన్నారు.

మొన్నటి వరకు టెట్ పరీక్ష కోసం ప్రిపేర్ అయ్యామని, వెనువెంటనే డీఎస్సీ పరీక్ష రాయడం ఎలా సాధ్యమవుతుందని, ప్రిపరేషన్ కు కనీసం 3నెలలు గడువు ఇవ్వాలన్నారు. టెట్- డిఎస్సి కి కేవలం 20 రోజుల సమయం ఇచ్చి రాత్రి రాత్రికే డిఎస్సీ పరీక్ష తేదీలు ప్రకటించడం అంటే డిఎస్సీ అభ్యర్థులు కొట్టుకు చావండి అన్నట్లు ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబిస్తుందని దీన్ని విడనాడాలని ఆయన అన్నారు. డీఎస్సీ పరీక్ష కనీసం ఒక 45రోజులు పోస్ట్ పోండ్ చేయాలని సోమవారం రోజు హైదరాబాదులో డీఎస్సీ విద్యార్థులు తమ ఆవేదనను ప్రభుత్వానికి వినిపించుకుంటున్న సందర్భంలో పోలీసులు డీఎస్సీ విద్యార్థులను అరెస్టు చేసి వారిని పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాంధీ హాస్పిటల్ లో దీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్ గారి ప్రాణానికి ఏమైనా జరిగితే దాని తర్వాత నిరుద్యోగుల ఆగ్రహానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వాయించాలి. నిరుద్యోగులతో పెట్టుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
అలాగే గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో 1:100 నిష్పత్తిలో మెయిన్స్ ఎంపిక చేయాలని, గ్రూప్ 2 పోస్టులు పెంచాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నిన్న మొన్నటి వరకు ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇచ్చిందని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రక్రియ కొనసాగుతుందనీ, బదిలీలు ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఏర్పడిన ఖాళీలకు అనుగుణంగా 25 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి మెగా డిఎస్సీ నిర్వహించి, నిరుద్యోగులకు గతంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రమోషన్ లో భాగంగా కొన్ని జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్, భాషా పండితులు పోస్టులు లేవని ఖాళీలకు అనుకూలంగా వాటిని పెంచి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కి జత చేయాలని , ప్రిపరేషన్ కోసం మరింత సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ గెలుపు

## తెలంగాణను అభివృద్ధి చేసింది కేసీఆరే.. ఇది చరిత్ర...ఈ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు.



**జగిత్యాల,జూలై01(నినాదం న్యూస్):** మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ గెలుస్తుందని, తెలంగాణ తెచ్చింది.. తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆర్.. ఇది చరిత్ర.. ఈ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించగా, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉందన్నారు. సంజయ్ పార్టీ పార్టీ మారడం వల్ల జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా ఉన్నట్లు కనిపిస్తున్నారని అన్నారు. కష్టాలు వచ్చినప్పుడే నాయకుల విలువ తెలుస్తుందన్నారు. జగిత్యాలలో కార్యకర్తలందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నట్లు ఇక్కడ పార్టీ నాయకులను పొగడ్తలతో ముంచిత్తారు. కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందన్నారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హయాంలోని కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేసారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నట్లు తెలిపారు. 2015లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారన్నారు. తెలంగాణను నడిపించలేకపోతున్నారని, చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్‌ను పడగొట్టే ప్రయత్నం చేశారన్నారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగబద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదన్నారు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలని అన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలె? అని ఎవరు పిచ్చి కుక్క? అని ప్రశ్నించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్‌ను కొట్టాలా?రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివని అన్నారు. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు.. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్‌లోనే చెప్పిండన్నారు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండన్నారు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమేమిటని ప్రజలు గుర్తించాలని అన్నారు. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచిందన్నారు. 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయిందన్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసన్నారు. మోడీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారన్నారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమిలో లేని పార్టీలకు ఇబ్బంది జరిగిందన్నారు. ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే కాదు.. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్‌లకు కూడా ఎదురుదెబ్బ తగిలిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇప్పుడిప్పుడే ఒక్కో అంశం అర్థమవుతోందన్నారు.రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన బీఆర్ఎస్‌ను బద్నాం చేశాడన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నాడు కానీ ఇప్పుడు అసలు విషయం తెలుస్తోంది.. ఓయూ విద్యార్థులు నిరసన మొదలుపెట్టారు. మోతీలాల్ అనే విద్యార్థి దీక్ష చేస్తుంటే పరామర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్సీని తరిమి కొట్టారన్నారు. డిసెంబర్ 9 రుణమాఫీ అన్నారు.. ఏడు నెలలు అయ్యింది.. టైమ్‌పాస్ చేస్తున్నారన్నారు. వృద్ధులకు 4 వేలు, రైతులకు రైతు భరోసా రూ. 15,000, మహిళలకు రూ. 2,500 అంటూ నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చారన్నారు. ఒకటి కాదు రెండు కాదు 420 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండన్నారు. వాటికి సంబంధించి ప్రజలు నిలదీస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లోనే ముసలం పుడుతుందని రేవంత్ భయపడ్డాడన్నారు. అందుకే ఎమ్మెల్యేలను గొర్రెలు, బర్రెల మాదిరిగా డబ్బులు పడేసి కొని తన దొడ్లో కట్టేసుకుంటున్నాడని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండన్నారు.ఒక్కో ఎమ్మెల్యేను చేర్చుకుంటూ బీఆర్ఎస్ ఖతం అయిపోయిందంటూ పుకార్లు పట్టిస్తున్నాడన్నారు. ఆయన మీడియాలో ఏదేదో కథనాలు రాయించుకుంటున్నాడని ఆరోపించారు. కానీ బీఆర్ఎస్ మళ్లీ గెలవటం ఖాయం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతారన్నారు.

# రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కొరకు స్థల పరిశీలన

**కోదాడ,జూలై 1(నినాదం న్యూస్):** జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతన మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2016 వ సంవత్సరంలో ఏర్పడిన అనంతగిరి మండలంలో ప్రభుత్వ కార్యక్రమాలు అద్దె భవనాలలో నేటి వరకు కొనసాగుతున్నాయి. గత కొంతకాలంగా నూతన భవనాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజల నుండి ప్రభుత్వానికి వినతులు వస్తున్నాయి. దీంతో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు నూతన భవనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈనెల మూడవ తారీఖున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే



ముందస్తుగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు కలిసి మండల కేంద్రంలో రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కార్యాలయాల ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు. నూతన భవనాల ఏర్పాటుతో మండలం మరింత అభివృద్ధి పథంలోకి వెళుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. స్థలం పరిశీలన చేసిన వారిలో....ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు,ఆర్డీఓ సూర్యనారాయణ, అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో తుమ్మల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,మండల నాయకులు బుర్రా పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, డేగ కొండయ్య,బుర్రా నరసింహారెడ్డి, అనంతగిరి మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి రామకోటయ్య, బెల్లంకొండ పరశురాములు, కాసాని వెంకయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లపై ఫిర్యాదు

**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 01 నినాదం న్యూస్ )** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్లపై జర్నలిస్టు పోలిశెట్టి సురేష్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు . మంగళవారం నాడు అవుట్ పేషంట్ చిట్టి తీసుకొని రూము నెంబర్ 5 లోకి వెళ్లా ను నా ఆరోగ్యం గురించి నా సమస్యను వినకుండా నన్ను అవమానించి దురుసు గా ప్రవర్తించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు సెక్యూరిటీని పిలిపించి బయటికి పంపడానికి ప్రయత్నించారు . ఈ విషయంపై చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ ప్రిన్సిపల్ హెల్త్ డిపార్ట్ వారికి ఫిర్యాదు చేశాను. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్లపై విచారణ చేసి ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల దగ్గర ఫిర్యాదుల బోర్డు ఏర్పాటు చేయించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అనుసంధానం



చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు .డాక్టర్ల పై విచారణ చేసే బాధ్యత నిజాయితీ అధికారులకు అప్పగించాలని వారానికి ఒకసారి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

# ప్రభుత్వ శిఖం భూమి కబ్జాపె కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఫిర్యాదు



కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్) ఒకటో డివిజన్ తీగల గుట్ట పల్లి పరిధిలోని ప్రభుత్వ శిఖం భూమిని కబ్జా చేస్తున్నారని, అట్టి స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి కాపాడాలని కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ సోమవారం అదనపు కలెక్టర్, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ కుమార్ దేశాయ్ కి ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా తీగలగుట్టపల్లిలోని సర్వేనెంబర్ 103 లో నీ మాలకుంట వద్ద 15 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ శిఖం భూమి ఉందని పేర్కొన్నారు. ఇట్టి శిఖం భూమిని కొంతమంది భూ కబ్జాదారులు ఆక్రమించుకొని కబ్జా చేస్తున్నారన్నారు. ఇక్కడి ప్రభుత్వ శిఖం భూమిని భూకబ్జాదారుల నుండి రక్షించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వో, సర్వేయర్లతో సర్వే చేయించి శిఖం భూమికి హద్దురాళ్ళు ఏర్పాటుచేసి , ప్రజా ప్రయోజనాలు అవసరాల కోసం ఇక్కడి భూమిని వినియోగించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

# పింఛన్ ఇప్పిస్తానని11ఎకరాల భూమి పట్టా చేయించుకున్న వైనం

**పెద్దమ్మనే మోసగించిన ఘనుడు**
**న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై1(నినాదం న్యూస్):** పింఛన్ ఇప్పిస్తానని చెప్పి సుమారు కోటి రూపాయల విలువ చేసే11ఎకరాల భూమి పట్టా చేయించుకున్న సంఘటన మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని టేకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.సంబందిత బాదితురాలు సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్ కు ఫిర్యాదు చేసింది.వివరాలలోకి వెలితే టేకులపల్లి గ్రామానికి చెందిన శీలం బాయక్క అనే వృద్ధురాలికి చెందిన టేకులపల్లి గ్రామ శివారులో12ఎకరాల భూమి ఉంది.అయితే బాయక్క మరిది కుమారుడైన శీలం శ్రీనివాస్ ఆ వృద్ధురాలికి ఫించన్ ఇప్పిస్తానని చెప్పి ఆమే11ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నాడు.వరుసకు పెద్దమ్మ అయిన బాయక్కను నమ్మించి కన్నెపల్లి తాహసిల్దార్ కార్యాలయానికి తీసుకువెళ్లి ఆమె పేరు మీద ఉన్న11 ఎకరాల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడు.కొద్దిరోజులు అయ్యాక బాధితురాలు రైతు బంధు రావడంలేదని తాహసిల్దార్ కార్యాలయా నికి వెళ్ళి తెలుసుకోగా ఈ విషయం బయట పడడంతో ఆమే షాక్ కు గురైంది.తను మోసపోయిన విషయం తెలుసుకుని శ్రీనివాస్ ను అడగగా నేను పంచాయతీరాజ్ కార్యాలయంలో పనిచేస్తానని తనకు అందరు అధి కారులు తెలుసునని నన్ను ఎవరు ఏం చేయారని బెదిరించాడని బాధితు రాలు విలపిస్తు తెలిపింది.శ్రీనివాస్ ది సొంత ఊరు కన్నెపల్లి మండలం జనకాపూర్ కాగా అతను మంచిర్యాలలోని పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడని బాధితురాలు పేర్కొంది.తనను మోసం చేసి అక్రమం గా పట్టా చేయించుకున్న శ్రీనివాస్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని,తన భూమి తనకు ఇప్పించాలని బాధితురాలు కలెక్టర్‌కు తన గోడు విన్నవించుకుంది.

# హజ్ యాత్రికుడికి ఘన సన్మానం..



**బెల్లంపల్లి జులై 1 (నినాదం న్యూస్):** పవిత్రహజ్ యాత్రకు వెళ్లి తిరిగి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నయీంను మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మిర్జా ఖదీర్ బేగ్,గౌస్ సే ఆజాం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఖాద్రి,మాజీ కోఆప్షన్ సభ్యులు అన్వర్ ఖాన్,మాజీ టౌన్ ప్రెసిడెంట్ జావీద్‌ఖాన్‌లు సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి రఫీ,ఎండి ఖాజా,ఎండి యూసుఫ్,ఎండి జహీర్ ఖాన్,ఎండి రంజాన్ అలీ,ఎండి యాకుబ్,ఎండి సమీర్,ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కిట్స్ వరంగల్ యంక్యాడ్ ల్యాబ్‌లో

# రాపిడ్ ప్రోటోటైపింగ్

**సి యఫ్ డి విశ్లేషణ అనే అంశంపై రెండు వారాల యఫ్ డి పి ఘనంగా ముగింపు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 01 (నినాదం న్యూస్):** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ ఆధ్వర్యంలో రాపిడ్ ప్రోటోటైపింగ్ అండ్ కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ (సి యఫ్ డి ) అనాలిసిస్ అనే అంశంపై రెండు వారాల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని యంక్యా డ్ ల్యాబ్ లో ముగింపు కార్యక్రమాలను మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం జూన్ 18 నుండి జూలై 1, 2024 వరకు రెండు వారాల పాటు ఘనంగా నిర్వహించిందని ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి ల క్ష్మీకాంతా రావు, కిట్స్ వరంగల్ కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి సతీష్ కుమార్, కిట్స్ వరంగల్ డీన్ అకడమిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపక బృందంను యఫ్‌డిపినీ విజయ వంతంగా నిర్వహించి నందుకు అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వి-యాక్సిస్ లెర్నింగ్ హైదరాబాద్, సహ వ్యవస్థాపకులు, దిలీప్ మాట్లాడుతూ అధ్యాపకుల నైపుణ్యం కోసం సి యఫ్ డి, త్రీడి ప్రింటింగ్, ఐ ఒ టి, ఎలక్ట్రికల్ వెహికల్ సిస్టమ్స్, ఎ ఐ, యం యల్ వంటి తాజా పరిశ్రమ సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. హ్యాండ్స్ ఆన్ అప్లికేషన్ పై చర్చను కొనసాగంచారు. మెకానికల్ ఇంజనీరింగ్ వారికి మూడు ప్రాథమిక టేక అవేలు ఇచ్చారు. అవి పరిశ్రమలతో భాగస్వామ్యం, నిరంతర అభ్యాసం, ప్రయోగాత్మక అప్లికేషన్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిశ్రమ 4.0ను సిద్ధం చేయబోతున్నారు. అంతే కాకుండా విద్యార్థులు సార్ట్-అప్ లతో కూడిన యువ పారిశ్రామిక వేత్తలు గా తయారు చేయ వచ్చును. ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యలో రాపిడ్ ప్రోటోటైపింగ్ అండ్ కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ యొక్క పాఠ్యాంశాలు ఇండస్ట్రీ కాలబోరేషన్తో కూడిన శిక్షణ ఉద్యోగ సముపార్జన లో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపి ముగించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ డీన్ అకడమిక్స్, ప్రొఫెసర్ కె వేణుమాధవ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ కె శ్రీధర్, ప్రొఫెసర్ కె రాజనరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ యు ఎస్ బాల్‌రాజ్, అధ్యాపక కోఆర్డినేటర్స్ గా కరుణాకర్, డాక్టర్ జి శ్రీను, డాక్టర్ ఇ రమేష్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి ప్రభాకరా చారి, 30 మంది ఇంజనీరింగ్ అధ్యాపక పార్టిసిపేన్ట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

### బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ

# రద్దు చేయాలని వినతి



**బెల్లంపల్లి జులై 1 (నినాదం న్యూస్):** సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి టిబిజికెఎస్ నాయకులు బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ఇంచార్జి వైద్యాధికారి కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే కుట్రలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో బొగ్గు బ్లాకులను వేలం వేయడానికి నిరసనగా వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ చేయడం వల్ల కార్మికుల మనుగడ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ వేలం మానుకోవాలని లేని పక్షంలో టిబిజికెఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, పిట్ కార్యదర్శి ఉదయ్ కిరణ్, నాయకులు గజెల్లి చంద్ర శేఖర్, బోగి శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, రాజేందర్, జ్ఞానదీప ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత చేరుకోవాలి..

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**







**నల్గొండ బ్యూరో జులై 1( నినాదం న్యూస్):** విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు పొందాలని రాష్ట్రరోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్ బి సి కాలనీలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, సామాన్య కుటుంబంలో జన్మించి అబ్దుల్ కలాం రాకెట్ ను కనుక్కోవడమే కాకుండా, భారతదేశ రాష్ట్రపతిగా పని చేశారని, మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని బాగా కష్టపడి చదివి జిల్లాకు, తల్లిదండ్రులకు ,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కేజీబీవీ పాఠశాల, కళాశాలకు స్పోర్ట్స్ కిట్స్ తో పాటు ,చిన్న చిన్న రిపేర్లు, వాటర్ ట్యాంకు, రిపేరీ వంటివి ఇదివరకె చేయించడం జరిగిందని,



పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తా మని మంత్రి తెలిపారు. నూతన లైబ్రరీ భవనాన్ని పాఠశాల యాజమాన్యం కోరగా వెంటనే మంజూరు చేశారు. పాఠశాలకు వచ్చే రోడ్డును సిసి రోడ్డు చేయిస్తామని, అలాగే పాఠశాలకు అవసరమైన అంతర్గత విద్యుత్ పోల్స్, లైటింగ్ మంచి సౌకర్యాలు అన్ని కల్పిస్తామని, విద్యార్థులు చదువు పైన దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి 20 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎస్ ఎల్ బి సి పాఠశాల రాష్ట్రంలోనే అన్నింటిలో ముందుండాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం విద్యార్థులు నామూషిగా భావించవద్దని ,గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్న విద్యార్థులకు గ్రామ ప్రాంతాల సమస్యలపై మంచి అవగాహన ఉంటుందని, అమ్మాయిలు దేనికి తీసిపోరాని, అబ్బాయిల కన్నా మెరుగ్గా చదువుతారని, స్త్రీ ఎంతో శక్తితో, పట్టుదలతో అన్ని విషయాలలో ముందు ఉంటుందని, చదువు అనే ఆయు ధాన్ని ఉపయోగించి ఏదైనా సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థినులను అన్నింటిలో తీర్చిదిద్దాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అధినవు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ సి ఓ అరుణకుమారి, ప్రిన్సిపల్ లలిత కుమారి తదితరులు హాజరయ్యారు.

# చిన్న పిల్లలతో చాకిరి చేయిస్తే క్రిమినల్ కేసు

- **బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం ఇవ్వండి.**
- **రామగుండం సీపీ శ్రీనివాస్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 1(నినాదం న్యూస్):** చిన్న పిల్లలతో బలవంతంగా బిక్షాటన, చాకిరీ( పనులు) చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేస్తామని రామగుం డం సీపీ శ్రీనివాస్ సోమవారంఒక ప్రకటనలో హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని, సబ్‌డివిజన్లలో జూలై1 నుండి 31వరకు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించనున్నట్లు తెలి పారు. పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్, కార్మిక, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, హెల్త్, తదితర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. పోలీస్ శాఖ నుంచి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో రామగుం డం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించనున్నట్లు తెలిపారు. 18సంవ త్సరాలలోపు తప్పిపో యిన, వదిలేసిన బాలకార్మికులు కిరాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లతోపాటు పలు చోట్ల పనిచేస్తు న్నారని తెలిపారు. రోడ్డుపై భిక్షాటన చేస్తున్న బాలకార్మి కుల గుర్తించి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. స్టేట్‌హోమ్‌కు పంపించ నున్నట్లు పేర్కొ న్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తూ కనిపిస్తే 1098, దయల్ 100కు లేదా స్థానిక పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. మంచిర్యాల సబ్ డివి జన్ ఇంచార్జి ఎస్ఐ 9848815 120, జైపూర్ సబ్‌డివిజన్ ఇంచార్జి ఎస్ఐ 9441122702, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ: 9490435081, పెద్దపల్లి సబ్‌డివిజన్ ఇంచార్జి ఎస్.ఐ 8712656507, గోదావరిఖని సబ్ డివిజన్‌ఇంచార్జి ఎస్.ఐ 9885508894 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రజా సమస్యలపై జూలై 8, 9న మండల కేంద్రాల్లో ధర్నాలు

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్ )** ధరణి సమస్యలు, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ఇవ్వాలని తదితర స్థానిక సమస్యలపై జూలై 8 ,9 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి అన్నారు. ఈరోజు స్థానిక కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో గిట్ల ముకుంద రెడ్డి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మిల్కురి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రైతులకు అనేక సమస్యలు ఉన్నాయని ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, రైతు భరోసా ఎకరాకు 15,000 ఇవ్వాలని, మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను జాప్యం చేయడం తగదని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, ఇంటి స్థలం లేనివారికి స్థలం ఇచ్చి నిర్మాణానికి, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలురకాల స్థానిక సమస్యలపై జూలై 8,9వ తేదీలలో తహసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి గుడికందుల సత్యం జి.భీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, ఎడ్ల రమేష్, సుంకరి సంపత్,డి . నరేష్, మక్కాపెల్లి పూజ తదితరులు పాల్గొన్నారు.

# 2న అతిథి అధ్యాపకుల డెమోలు రద్దు చెయ్యాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 1(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాలలో జులై 2న అతిథి అధ్యాపకుల డెమోలు వెంటనే రద్దు చెయ్యాలని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ డిగ్రీ ఐడి కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రపాణి కి పలువురు అధ్యాపకులు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గతంలో బెల్లంపల్లి ప్రిన్సిపాల్ పై అనేక ఆరోపణలు వచ్చాయని,విచారణ సమయంలో అతిథి అధ్యాపకుల విషయంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్



వ్యవహరిస్తున్న తీరుపై అందరు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసామని,ఆయనపై చర్యలు తీసుకోకుండా అతను అధ్యాపకులకు డెమోలు నిర్వహిస్తే పాత వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు వ్యతిరేకంగా పనిచేసిన పాత గెస్ట్ లెక్చరర్ లను ఎవ్వరిని తీసుకొను అని బెదిరించిన విషయం గుర్తు చేశారు.ఈ డెమోలు అపకుంటే ఎస్సి,ఎస్టి కమీషన్, మానవ హక్కుల కమీషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.అతనిపై వచ్చిన ఆరోపణల్లో సాక్షాలను జతపర్చడంతో గతంలో పనిచేసిన అతిథి అధ్యాపకులు తొలగించే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కాకుండా వేరే వారితో నియామకాలుచేపట్టాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో డాక్టర్ కొండగొర్ల చంద్రశేఖర్, రామరాజు,పైడాకుల రవి,ఝాన్సీ,రజిత తదితరులు ఉన్నారు.

# ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్.**

**తొర్రూరు 01 (నినాదం న్యూస్):** బోధన ఫీజులు ఉపకార వేతనా లు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కి వినతి పత్రం అందజే శారు. మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 7వేల కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.బోధన ఫీజులు ఉపకార వెతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 7, వేల కోట్లకు చేరుకున్నాయి... దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది అని అన్నారు. ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు 1500 కోట్లకు పైగా బిల్లు లకు సంబంధించిన టోకెన్లను అక్కడే ఉన్నాయి ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులో మార్చి 31 లోగా విడుదల చేయాల్సిన విడుదల చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటని



ఆయన ప్రశ్నిం చారు. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిం చిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుం దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల కాలంలో విద్యా రంగానికి ఓరిగిందేమి లేదని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామరాజు, యాకయ్య,వెంకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**జమ్మికుంట, జూలై1 (నినాదం న్యూస్):** ఈరోజు తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్ నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. తెలంగాణలోని ప్రభుత్వ వైద్యుల సేవలను మంత్రిగారు కొనియాడారు.తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్టు ,రాబోయే రోజుల్లో అన్ని ప్రాథమిక కేంద్రాల నుండి రిఫరల్ ఆసుపత్రుల వరకు అనుసంధానం చేసేలా వ్యవస్థను తీసుకువస్తామని, మానవ వనరుల కొరత లేకుండా డాక్టర్ల నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు అన్ని రకాల పోస్టులను భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. అనంతరం తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కత్తిజనార్ధన్ అతితక్కువ కాలంలోనే ప్రజారోగ్య వైద్యుల భర్తీకి 435 పోస్టులను మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యుల రిక్రూట్మెంట్ లో వయసుకు ప్రాధాన్యతనిస్తూ సీనియారిటీ పాయింట్లు కలపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు... అలాగే మిగతా శాఖలో ఉన్న వైద్యుల పోస్టులను కలిపి పోస్టుల సంఖ్యను పెంచాలని విన్నవించారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పూర్ణచందర్ డాక్టర్ రాంబాబు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ అభిరామ్, డాక్టర్ శశి కుమార్, డాక్టర్ నిఖిల్ డాక్టర్ వంశీ డాక్టర్ భరత్, డాక్టర్ నవీన్ తో పాటు వివిధ జిల్లాల నుండి పబ్లిక్ హెల్త్ డాక్టర్ లు పాల్గొన్నారు.

# నాటు సారా కేసులో జరిమాన



**భీమదేవరపల్లి జూలై 1(నినాదం న్యూస్):** గత నెల 24న నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తున్న నలుగురు మహిళ లకు రూ.1లక్ష 80 వేల జరిమానా విధించగా మరో మహిళ సరోజన పరారీలో ఉండటంతో సోమవారం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని వడ్డెర కాలనీలో గత రెండు వారాల క్రితం నాటు సారా కాస్తున్నారనే పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీ సామాగ్రి స్వాధీనం చేసుకుని లక్ష్మీ, స్వరూప, రేణుక, కొమురమ్మలను పట్టుకుని కేసు నమోదు చేసారు. పరారీలో ఉన్న మహిళ వల్లెపు సరోజనను భీమదేవరపల్లి డిప్యూటీ తహశీల్దార్ దరావత్ సూర్య ఎదుట బైండోవర్ చేసి రూ.45 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై మమత, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులకు జీతాలు చెల్లించాలి



**భీమదేవరపల్లి జూలై 1 (నినాదం న్యూస్) :**గ్రామపం చాయతి కార్మికులకు గత కొన్ని నెలల నుండి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అని బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పశ్చిమ రవీందర్ గౌడ్ భీమదే వరపల్లి మండలం ముల్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పరిశుభ్రత, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక నిర్వహణ, ప్రజలకు వ్యాధు లు ప్రభలకుండా మందుల పిచికారి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నీటి సరఫరా, వీధిలైట్లు, నిర్వాహణ ఇలా వెట్టిచాకిరి చేయించుకుంటూ జీతాలు ఇవ్వకపో వడం వల్ల అప్పులతో వెళ్లదీయడము జరుగుతుంది. పిల్లల చదువులకు ఫీజులు కట్టలేకపోతున్నారు. కానీ ఎమ్మెల్యేలకు మాత్రం నెల ఒకటవ తారీకు జీతాలు ఒకటో తారీకు పడతాయి. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఇట్టి విషయంలో కార్మికులకు న్యాయం చేయాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. కార్యక్రమంలో బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, దేగల వెంకటేశ్వర్లు, బోయిని బాబు, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ వెలుపల రాజు, బీఎస్పీ మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు,కొప్పూరు గ్రామ శాఖ అధ్యక్షులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్ ప్లాట్ల అనుమతి నిబంధనలు

# తప్పకుండా పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 1( నినాదం న్యూస్) :** లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూ చ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లే అవుట్ కమిటీ సమావేశమై కమిటీ ముందుకు వచ్చిన లేఔట్ల పై చర్చించారు.లే అవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్ఠంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని అందువల్ల కమిటీ లో ఉన్న మున్సిపల్ శాఖతో పాటు, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్ ను పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందన్నారు. అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని, రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంభంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ రోజు కమిటీ ముందుకు నాలుగు లేఅవుట్ ల దరఖాస్తులు పరిశీలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, ఇరిగేషన్ అధికారి, లే అవుట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ బాదిత రైతులకు అందని సాయం



**తుంగతుర్తి,జూలై 01(నినాదం న్యూస్):**నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట శివారులో ఎస్సారెస్పీ కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2010 లో ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువ నిర్మాణంకు మా వద్ద నుండి భూసేకరణ చేసినారని అప్పట్లో భూమి కోల్పోయిన రైతులకి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు మాకు నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు యారాల రామ్ రెడ్డి,ఆకుల వెంకటయ్య,పూలమ్మ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి సెల్ ఫోన్ అందజేసిన ఎస్ఐ




**బెల్లంపల్లి జులై 1 (నినాదం న్యూస్):** సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన సెల్ ఫోన్ ను గుర్తించి దేవపూర్ కు చెందిన ఠాకూర్ పూజిత కు కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన, పోగొట్టుకున్నట్లయితే వెంటనే సిఈఐఆర్ ద్వారా ఆనెంబర్ను www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని,అలా చేసినట్లయితే బాధితులకు చెందిన సెల్ ఫోన్ లను త్వరగా పెట్టుకోవచ్చని తెలిపారు.ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.